మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

సెప్టెంబర్, 2025 సంపుటి 15 , సంచిక 4

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc





# EVERYDAY LIVING MADE EASY

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

ASBL LOFT

LUXURY 3BHKS

AT ₹ 1.84 Cr

## Nearby Landmarks

- LARGEST GOOGLE OFFICE
- LARGEST AMAZON OFFICE
- CONTINENTAL HOSPITAL
- WIPRO CIRCLE
- KEYSTONE INTERNATIONAL SCHOOL
- MYSCAPE JUNCTION




20+ IT Parks

8+ International Schools

11+ Entertainment Zones

5 mins from — ORR, ISB Road & Wipro Circle

10 mins from — Hitec City

15 mins from — Raidurg Metro Station

30 mins from — Airport

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761



మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

సెప్టెంబర్, 2025 సంపుటి 15 , సంచిక 4

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc






మోదీ చైనా పర్యటన విజయవంతం 4వ పేజీలో...



అనంతపురంలో సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభ విజయవంతం 7 పేజీలో...



హ్యూస్టన్ లో దిగ్విజయంగా 14వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు 16వ పేజీలో...



ఘనంగా సింగపూర్ తెలుగు సమాజం (STS) గోల్డెన్ జూబ్లీ వేడుకలు 10-11వ పేజీలో...



ఘనంగా సైమా 2025 అవార్డు వేడుకలు 17 వ పేజీలో...



ఛార్లెట్ లో తానా 'బ్యాక్ ప్యాక్' కార్యక్రమం..పిల్లలకు స్కూల్ బ్యాగ్ల పంపిణీ 12వ పేజీలో...






# మోదీ చైనా పర్యటన విజయవంతం

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏడేళ్ల అనంతరం తొలిసారిగా చైనాలో జరిపిన పర్యటన అనేక విధాల సత్ఫలితాలనిచ్చింది. ఇది అంతర్జాతీయ దేశాలకు ముఖ్యంగా పెత్తనం చెలాయించాలన్న దేశాలకుతగిన సందేశం పంపింది. మోదీ తనదైన శైలిలో చైనా నాయకులతో మాట్లాడిన తీరు, వారి నుంచి సానుకూలంగా ప్రకటనలు వచ్చేలా చేసుకోవడం వంటివి మోదీ నాయకత్వ ప్రతిభను తెలియజేశాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడిపై మూణ్ణెల్లు గడిచినా ఉలుకూ పలుకూ లేకుండా ఉండి పోయిన షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీవో)తో ఆ ఘటనను ఖండిస్తూ తీర్మానం చేయించింది. చైనా, రష్యాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరుచుకునే దిశగా ప్రగతి సాధించింది. ఈ పరిణామాలన్నీ యాదృచ్ఛికంగా జరిగినవి కాదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేసిన పన్నుల భారంతో ఏర్పడిన అయోమయ వాతావరణాన్ని ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు ఒక కుదుపు కుదిపింది. ప్రపంచవ్యాప్త మీడియా ఈ శిఖరాగ్ర సదస్సు కన్నా మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు చర్చించుకుంటున్న వీడియోకూ, ఛాయాచిత్రాలకూ అత్యధిక ప్రాధాన్యమివ్వటం విశేషం. భారతీయ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50% టారిఫ్‌ల భారం మోపిన వేళ ఎస్‌సీఓ వేదికగా భారత్, చైనా మైత్రీబంధం బలపడటం వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలకు దర్పణం పట్టింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మోదీ చైనాలో పర్యటించడం విశేషం. భేటీ తర్వాత మోదీ చైనా కమ్యూనిస్ట్‌పార్టీ పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యుడు కాయ్‌క్వీని కలిశారు. జిన్‌పింగ్‌తో ఉమ్మడి నిర్ణయం పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చేలా సాయపడాలిన కాయ్‌క్వీని మోదీ కోరారు.

గల్వాన్ ఘటన తర్వాత ఉద్రిక్తతకు నిలయంగా మారిన సరిహద్దు సమస్యను పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ముందుకొచ్చాయి. షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సన్నాహక భేటీలో భాగంగా భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తియాంజిన్ తీరనగరంలో దాదాపు 60 నిమిషాలపాటు జరిగిన ఈ భేటీ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు.



‘భారత్, చైనా ద్వైపాక్షిక ఒప్పందాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఇరువురం కంకణబద్ధమయ్యాం. సమష్టిగా వాణిజ్యం, పెట్టుబడులను మరింతగా విస్తరించి అంతర్జాతీయ వాణిజ్య సుస్థిరతలో మన రెండు ఆర్థికవ్యవస్థలు ఎంతటి కీలకమో చాటి చెబుదాం. సరిహద్దు వెంట ఉద్రిక్తత పొడచూపినా సరే ప్రస్తుతం శాంతి, సుస్థిరత కొనసాగడం సంతోషదాయకం. సరిహద్దు వివాదాల పరిష్కారంలో మన ఇరుదేశాల ప్రతినిధి బృందాలు ఉమ్మడి నిర్ణయంతో ముందుకు వెళ్తున్నాయి.

భారత్, చైనా మధ్య నేరుగా విమానసర్వీసులను సైతం పునరుద్ధరించాం. మన ద్వైపాక్షిక సహకారం అనేది ఇరుదేశాల్లోని 280 కోట్ల మంది ప్రజల సంక్షేమంతో ముడిపడి ఉంది. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో మన బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్దాం. షాంఘై సహకార సంస్థకు అధ్యక్ష బాధ్యతలు అద్భుతంగా పోషిస్తున్న మీకు నా అభినందనలు. కజాన్ నగరంలో మన చివరి భేటీ ఇరుదేశాల ద్వైపాక్షిక బంధంలో పురోగతికి బాటలువేసింది”అని జిన్‌పింగ్‌తో మోదీ అన్నారు. ద్వైపాక్షిక భేటీ తర్వాత జిన్‌పింగ్ షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) విందు కోసం సభ్యదేశాల అగ్రనేతలను ఆహ్వానించారు. ఇందుకోసం తొలుత ఒక్కో నేతలను వేదిక మీదకు ఆహ్వానించి విడివిడిగా ఫొటో దిగారు. తర్వాత నేతలందరితో కలిసి సతీసమేతంగా గ్రూప్ ఫొటో దిగారు. ఇందులో జిన్‌పింగ్, ఆయన భార్య పెంగ్ లియువాన్ ముందు వరసలో మధ్యలో నిల్చున్నారు. జిన్‌పింగ్‌కు కుడివైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ నిల్చున్నారు. మరో ఇద్దరు నేతల తర్వాత ప్రధాని మోదీ సైతం ముందు వరసలో నిల్చుని గ్రూప్ ఫొటోకు పోజిచ్చారు. టర్కీ అధ్యక్షుడు రిసెప్ తయ్యిప్ ఎర్డోగన్, మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజ్జు, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తదితరులు ముందు వరసలో నిల్చున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ అగ్రనేతలు ఇలా ఒక అంతర్జాతీయ వేదికపై కనిపించడం ఇదే తొలిసారి. కజక్‌స్తాన్, కిర్గిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఇరాన్, బెలారస్‌సహా పలు దేశాల అగ్రనేతలు పర్యవేక్షక, దౌత్య భాగస్వామి, అతిథులుగా ఎస్‌సీఓ విందులో పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి, ఆసియాన్ వంటి సంస్థలు సైతం ఎస్‌సీఓ చర్చల్లో పాల్గొననున్నాయి. రెండ్రోజుల పర్యటన నిమిత్తం చైనాకు విచ్చేసిన ప్రధాని మోదీ అక్కడ ఎక్కడికి వెళ్లాలన్నా ప్రభుత్వ వాహనంలోనే వెళ్లాల్సి ఉంటుంది. అందుకోసం మోదీ కోసం ప్రత్యేకంగా హాంగ్‌క్వీ కారును తెప్పించారు. ఈ మోడల్ కారు అంటే జిన్‌పింగ్‌కు మహా ఇష్టం.

2019లో మహాబలిపురంలో జిన్‌పింగ్ పర్యటించినప్పుడ ఇదే యాంగ్‌క్వీ ఎల్5 కారులో కలియతిరిగారు. ఈ కారును రెడ్‌ఫ్లాగ్ అని కూడా పిలుస్తారు. మేడిన్ ఇండియాలాగే ఈ కారు మేడిన్ చైనా అన్నమాట.



# హైదరాబాద్ అభివృద్ధికి కలిసిరండి...రేవంత్ రెడ్డి

ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధికి అందరూ కలిసి రావాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ సమాజానికి అంకితం ఇవ్వబోతున్నామన్నారు సీఎం రేవంత్. ఎవరెన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వం తిప్పికొడుతుందన్నారు సీఎం రేవంత్. ఇది ఇందిరమ్మ రాజ్యమని, ఈ రాజ్యంలో పేదోళ్లకు న్యాయం జరుగుతుందన్నారు. నగర తాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గండిపేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రూ.7,360 కోట్ల వ్యయంతో గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ (ఫేజ్-2, 3) పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్ నగర దాహార్తిని తీర్చడమే కాకుండా, మూసీ నదిని శుద్ధి చేసి ప్రజలకు మళ్లీ జీవం పోసే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నాం" అని తెలిపారు. '1908 లో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించి నిజాం ప్రభుత్వం హైదరాబాద్ ప్రజలను వరదల నుంచి కాపాడింది. వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతున్నాయంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టినే కారణం. కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయి. 1965 లో మంజీరా నది నుంచి నగరానికి తాగు నీరు అందించింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. 2002 లో కృష్ణా నదీ జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలది. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారు. నెత్తిమీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు




పడింది. కాలుష్యమయమైన మూసీతో నల్లగొండ జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషతుల్యమైన మూసీని ప్రక్షాళన చేస్తానని నల్లగొండ జిల్లా ప్రజలకు ఆనాడే మాట ఇచ్చా. 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలించబోతున్నాం. ఇందులో 16 టీఎంసీలను హైదరాబాద్ తాగునీటి కోసం వినియోగించబోతున్నాం. చెరువులను నింపుకుంటూ 4 టీఎంసీలను మూసీకి తరలించి మూసీని ప్రక్షాళన చేస్తాం. శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలను హైదరాబాద్ తరలిస్తున్నాం. ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారు. చేవెళ్లలో వైఎస్ ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాసుల కక్కుర్తితో తలను తొలగించింది మీరు కాదా?, చేవెళ్ల, తాండూరు, పరిగికి సాగునీరు అందకపోవడానికి కారణం మీరు కాదా?, తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

ప్రాజెక్ట్ ద్వారా 20 టీఎంసీల గోదావరి నీళ్లు, వాటిలో 15-16 శాతం టీఎంసీలు హైదరాబాద్‌కు తాగునీటిగా.. మిగిలినవి చెరువుల నింపుదలకు, మూసీ ప్రక్షాళనకు వినియోగిస్తామని హామీ ఇచ్చారు. మాజీ ప్రభుత్వాలు తగిన



ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించిన సీఎం రేవంత్ రెడ్డి.. "తెలంగాణ ఏర్పడిన తర్వాత 10 ఏళ్లలో ఒక్క చుక్క గోదావరి లేదా కృష్ణా నీళ్లు కూడా తరలించలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తిరిగి బాధ్యతలు చేపట్టిన తర్వాతే మళ్లీ ఈ ప్రాజెక్టులు పునఃప్రారంభమయ్యాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లోపాలను ఎత్తిచూపుతూ.. "కాళేశ్వరం ఇప్పుడు కూలేశ్వరం అయింది" అంటూ బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

రాబోయే 100 సంవత్సరాలపాటు తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపే రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తాం" అని ప్రకటించారు. చివరిగా.. ప్రాజెక్టు అమలులో ఎవరైనా నష్టపోతే వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇస్తూ.. "ఇది ఇందిరమ్మ రాజ్యం – పేదోళ్ల రాజ్యం. ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి – మీనాక్షి నటరాజన్

తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్‌కు పార్టీ కట్టుబడి ఉందన్నారు. స్థానిక ఎన్నికల విషయంలో రిజర్వేషన్ల కల్పనే ప్రధానమని పార్టీ యోచిస్తోందని చెప్పారు. గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ విస్తతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సమన్వయంతో పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు 90 శాతం మంది ప్రజలకు అందుతున్నాయన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై వచ్చే నెల నుంచి పార్టీ దృష్టి సారిస్తుందని.. ఉపఎన్నికలో గెలుపే లక్ష్యంగా నేతలంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. వచ్చే వారంలో డీసీసీ కమిటీలు పూర్తవుతాయని.. గ్రామ శాఖ అధ్యక్షుల ఎంపికను 3 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీల సమరభేరి సభను విజయవంతం చేయాలని మీనాక్షి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అజేయంగా నిలపడం కోసం పీసీసీ చీఫ్ చేసే ప్రతి పనికీ సీఎం రేవంత్‌తోపాటు మంత్రివర్గమతా అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా నేతలంతా కలిసి పనిచేయాలన్నారు. పార్టీ కోసం



కష్టపడిన ప్రతి ఒక్కరి సమాచారం తమ వద్ద ఉందని.. అందరికీ ఏదో ఒక రూపంలో న్యాయం జరుగుతుందని భట్టి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలపట్ల ఆకర్షితులై గ్రామ, మండల స్థాయి నుంచి వస్తున్న వివిధ పార్టీల నేతలను ఉద్యమంలాగా పార్టీలోకి ఆహ్వానించాలని కోరారు. ప్రభుత్వ పథకాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను పార్టీ నేతలు, కార్యకర్తలు తీసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు. 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని.. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఖతమై రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తోపాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ల చైర్మన్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌చార్జీలు, జై బాపు జై భీం కార్యక్రమాల కమిటీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:15 September : 2025 Issue:4

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
Flat No 204, Samshraya Homes,
Prasanth Nagar, Kukatpally Y Junction,
Hyderabad - 72

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# ఉప రాష్ట్రపతిగా సీపీ రాధా కృష్ణన్ ఘన విజయం



భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి, కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం నిర్వహించింది. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, కూటమి అభ్యర్థి అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 17 మంది ఎంపీలు గైర్హాజరవగా, 15 ఓట్లు చెల్లకుండా పోయాయి. దక్షిణ భారత భాజపా నేతల్లో అత్యంత సీనియర్. 2004 లో ఐక్యరాజ్యసమితి వెళ్లిన భారత పార్లమెంటరీ టీమ్ లో సభ్యుడిగా ఉన్నారు. 2014 లో తైవాన్ కు వెళ్లిన తొలి పార్లమెంటరీ టీమ్ లో సభ్యుడిగా ఉన్నారు. 2020 లో కేరళ భాజపా వ్యవహారాల ఇంచార్జ్ గా నియమితులై 2022 వరకు పనిచేశారు. 1998 బి 2004 వరకు ఎంపీ గా ఉన్నారు. ఆర్ ఎస్ ఎస్ మద్దతు ఉండటం, 2026 లో తమిళనాడు ఎన్నికలు వుండటంలాంటి కారణాలతో రాధాకృష్ణన్ అభ్యర్థిత్వం వైపు మొగ్గుచూపేల చేసింది.

# నేపాల్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా సుశీల కర్కీ ప్రమాణ స్వీకారం

నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రిగా నేపాల్ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీల కర్కీ (73) ప్రమాణ స్వీకారం చేశారు. హిమాలయ దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ప్రెసిడెంట్ ఆఫీసు లో ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడు రామ్‌సహాయ్ యాదవ్, సుప్రీంకోర్టు ప్ర ధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్‌మన్‌సింగ్ రావత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన తాత్కాలిక ప్రభుత్వం ఆరు నెలల్లోగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుందని రామచంద్ర పౌడెల్ చెప్పారు. నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారడం, ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేయడం తెలిసిందే. తాత్కాలిక ప్రధానమంత్రి ఎంపికపై జెన్ జెడ్ ప్రతినిధులతో జరిగిన చర్చలు శుక్రవారం కొలిక్కి వచ్చాయి. జస్టిస్ సుశీల కర్కీకి జెన్ జెడ్ మద్దతు లభించింది. ఎక్కువ మంది ఆమె వైపే మొగ్గు చూపారు. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్, ఆర్మీ చీఫ్, జెన్ జెడ్ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల్లో జస్టిస్ సుశీల ఎంపికకు ఆమోదముద్ర వేశారు. దాదాపు ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది. నేపాల్ సుప్రీంకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె ఇప్పటికే రికార్డుకెక్కారు. తాత్కాలిక ప్రధానమంత్రి హోదాలో




మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. నేపాల్ పార్లమెంట్‌ను రద్దు చేయాల్సిందిగా తొలి కేబినెట్ సమావేశంలో అధ్యక్షుడికి సిఫార్సు చేయనున్నారు. ఈ మేరకు జెన్ జెడ్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో ఒప్పందం కుదిరింది. దేశంలో అవినీతి అరికట్టాలని యువత ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. జస్టిస్ సుశీల 1952 జూన్ 7న తూర్పు నేపాల్‌లోని బిరాట్‌నగర్‌లో సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఈ ప్రాంతం ఇండియా సరిహద్దులోనే ఉంది. ఆమెకు భారత్‌తో ఎంతో అనుబంధం ఉంది.

50 ఏళ్ల క్రితం భారత్‌లోని బనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకున్నారు. పొలిటికల్ సైన్స్‌లో పీజీ పూర్తిచేశారు. అనంతరం నేపాల్‌లో న్యాయ విద్య అభ్యసించి, న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టారు. 2016 జూలైలో నేపాల్ సుప్రీంకోర్టులో 24వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 11 నెలల పాటు ఆ పదవిలో కొనసాగారు. జస్టిస్ సుశీల తల్లిదండ్రులకు మొత్తం ఏడుగురు సంతానం కాగా, అందరికంటే ఆమె పెద్ద. ప్రముఖ నేపాలీ కాంగ్రెస్ నాయకుడు దుర్గాప్రసాద్ సుబేదీని జస్టిస్ సుశీల పెళ్లిచేసుకున్నారు. బనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకుంటున్న సమయంలోనే వారిద్దరికీ పరిచయం ఏర్పడింది. జస్టిస్ సుశీల పలు పుస్తకాలు రచించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే కర్కీ తొలి కేబినెట్ మీటింగ్ నిర్వహించారు. 2026 మార్చి 4న పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే ఆరు నెలలోపు ఎన్నికలు నిర్వహించడానికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా వెలువడే అవకాశం ఉంది.





## మోదీని కలిసిన లోకేశ్... పెట్టుబడుల సాధనకు సహకరించండి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, టీడిపి యువ నాయకుడు నారా లోకేష్ ఇటీవల తన ఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం, ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మీ సహకారం, మార్గదర్శనం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా మీ సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం, మీ నేతృత్వంలో వికసిత్ భారత్ 2047లో భాగస్వాములం అవుతామని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

**ఆస్ట్రేలియా ఆహ్వానం**

విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేష శ్రీకారం చుట్టిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్లో భాగస్వాములవ్వాలంటూ మంత్రి లోకేష్కు ప్రత్యేక ఆహ్వానం పంపింది. ఈమేరకు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈమేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్ను కోరింది. గత 20 ఏళ్లలో భారతదేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమం ద్వారా ఆస్ట్రేలియాలో పర్యటించారని, 2001లో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా 'ఎస్వీపీ'లో భాగస్వాములయ్యారని వెల్లడించింది. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్లో భాగస్వామ్యం కావడం ద్వారా ఆస్ట్రేలియాలోని కీలక రాజకీయ నేతలు, విద్యారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుంది.

**ప్రపంచ గుర్తింపు**

ఏపీ విద్యావ్యవస్థలో ప్రభుత్వం చేప ట్టిన సంస్కరణలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తోందని నోబెల్ బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త, యూనివర్సిటీ ఆఫ్ చికాగో ప్రొఫెసర్ మైఖేల్ క్రెమర్ ప్రశంసించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆయన సమావేశ మయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగో బృందం నిర్వహించిన అధ్యయనం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో ఎడ్‌టెక్ సామర్థ్యం పెరిగిందని వివరించారు. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పీఏఎల్) కార్యక్రమాన్ని ఉపయోగించిన విద్యార్థులు కేవలం 17 నెలల్లోనే పీఏఎల్ లేని పాఠశాలల విద్యార్థుల కంటే 2.25 రెట్లు అభ్యసన పురోగతిని సాధించారని వివరించారు. అన్ని తరగతుల విద్యార్థుల్లో ముఖ్యంగా చిన్న తరగతుల విద్యార్థులలో ఈ పురోగతి స్పష్టంగా కనిపించిందని గణాంకాలతో సహా తెలిపారు. పీఏఎల్ విని యోగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో ఉండి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. ఇటీవల గుజ రాత్ సమగ్రశిక్ష బృందం ఏపీలో పర్యటించి పీఏఎల్ అమలు తీరు సత్ఫలితాలు ఇస్తోందని, తమ రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని చెప్పిన అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 2018లో 60 పాఠశాలల్లో ప్రారంభమైన పీఏఎల్ కార్యక్రమం, ప్రస్తుతం 26 జిల్లాల్లోని 1,224 పాఠశాలలకు విస్తరించి 3.25 లక్షల మందికి పైగా విద్యార్థులకు చేరువైందన్నారు. పీఏఎల్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్(సీఎస్ఎఫ్) సహకా రంతో అమలవుతుండగా కన్వే జీనియస్ టెక్నాలజీ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు.




## అనంతపురంలో సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభ విజయవంతం

అనంతపురంలో కూటమి పార్టీలు తొలిసారిగా ఉమ్మడిగా నిర్వహించిన సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోత్సవ సభ విజయవంతమైంది. బహిరంగ సభకు భారీ సంఖ్యలో జనం, పార్టీల శ్రేణులు హాజరయ్యారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని కూటమి నేతలు సభావేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఈ సభను ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ సూపర్ సిక్స్ జెండాలతో పార్టీ శ్రేణులు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహపరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణులనుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జై సీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది.

సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ సభ రాజకీయాలు, ఓట్లు కోసం కాదన్నారు. 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టున్నామని చెప్పేందుకే ఈ సభను ఏర్పాటు చేసినట్లు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని చెప్పేందు తాము అనంతపురానికి వచ్చామన్నారు. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు రామరాజ్యం లక్ష్యంగానే కూటమి పరిపాలన సాగుతుందని ప్రకటించారు. సభా వేదికనుంచి ఆటో డ్రైవర్లకు ఊహించని కానుక ప్రకటించారు. దసరా రోజున ఆటో డ్రైవర్లందరికీ ఆర్థిక సాయం కింద రూ.15 వేల రూపాయలు అందిస్తామని స్పష్టం చేశారు. ఏటా ఈ మొత్తం ఆర్థికసాయంగా వారికి అందుతుందని వరం ప్రకటించారు. ఇక -రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో ప్రజలు, పార్టీల శ్రేణులు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, బీజేపీ నేతలు కనిపించడంతో కూటమి నిండుదనం కొట్టొచ్చినట్టు కనిపించింది. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమావేశంలో నేతలు ఏకరువు పెట్టారు. 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.





# అమెరికాలో ఘనంగా భారత స్వాతంత్ర్య దిన వేడుకలు

అమెరికాలోని వివిధ నగరాల్లో భారత స్వాతంత్ర్య దిన వేడుకలు వైభవంగా జరిగాయి. న్యూయార్క్ నగరంలో జరిగిన ఎఫ్ఐఎ ఇండియా డే వేడుకల్లో తెలుగు సినిమాల్లో పాపులర్ హీరోగా పేరు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక గ్రాండ్ మార్షల్స్ గా వ్యవహరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఇద్దరూ జంటగా న్యూయార్క్ వీధుల్లో సందడి చేశారు. ఇండియా డే వేడుకల్లో పాల్గొన్న అభిమానులను, ఎన్నారైలను, భారతీయ సంఘాల సభ్యులను ఉత్సాహపరిచారు. పరేడ్‌లో వీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇందులో పెద్ద ఎత్తున ఎన్నారైలు, భారతీయ సంఘాలు పాల్గొని తమ దేశభక్తిని చాటాయి. దాదాపు లక్షలమంది పాల్గొన్న ఈ 43వ వార్షిక ఇండియా డే పరేడ్ లో 'వందేమాతరం", "భారత్ మాతా కీ జై" వంటి దేశభక్తి నినాదాలు మిన్నంటాయి. మాడిసన్ అవెన్యూలో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని అద్భుతంగా చాటిచెప్పారు. "సర్వే సుఖినా భవంతు" అన్న ఇతివృత్తంతో ఈ పెరెడ్ ను నిర్వహించారు. ఈ పరేడ్‌లో 34 ఆకర్షణీయమైన శకటాలు (ఫ్లోట్స్), 21 మార్చింగ్ బృందాలు, 20 సాంస్కృతిక ప్రదర్శనలు భారతదేశంలోని అన్ని ప్రాంతాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేశారు. అన్నిటికంటే ఎత్తుగా ఉన్న ఇస్కాన్ వారి జగన్నాథ్ రథ యాత్ర శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రిక్‌మాక్స్ కనెక్ట్ శకటం అమెరికన్ యువ క్రికెట్ విప్లవాన్ని ప్రతిబింబించింది. అనేక మంది పిల్లలు మాడిసన్, పార్క్ అవెన్యూలలో క్రికెట్ ఆడటం, ఈ క్రీడ ప్రాచుర్యాన్ని చాటిచెప్పింది. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. చికాగోలో భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, నేషనల్ ఇండియా హబ్ మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ) చికాగో సంయుక్తంగా ఆగస్టు 16న డేలీ ప్లాజాలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ నాయకులు, ఎన్నికైన అధికారులు మరియు భారతీయ డయాస్పోరా సభ్యులు సహా 120 మందికి పైగా వ్యక్తులు పాల్గొన్నారు.




## నాట్స్ దేశభక్తి

న్యూయార్క్ నగరంలో ఎఫ్.ఐ.ఏ ఆధ్వర్యంలో జరిగిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) నేనుసైతం అంటూ పాల్గొని మాతృభూమి పట్ల మమకారాన్ని చాటింది. నాట్స్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ పెరెడ్ లో పాల్గొని జన్మభూమి పట్ల తమకు ప్రేమను ప్రదర్శించారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఎఫ్.ఐ.ఏ ఏర్పాటు చేసిన ర్యాలీలో నాట్స్ శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల సాంస్కృతిక, సామాజిక పరిస్థితులను ప్రతిబింబించేలా ఉన్న ఈ శకటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో నాట్స్ పూర్వ చైర్ విమెన్ అరుణ గంటి, నాట్స్ అధ్యక్షుడు శ్రీ హరి మందాడి, బోర్డ్ డైరెక్టర్ బిందు యలమంచిలి, నాట్స్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ హరినాథ్ బుంగటావుల, బోర్డ్ డైరెక్టర్ వెంకట్ శాఖమూరి, నాట్స్ జాయింట్ సెక్రటరీ రామ్ నరేష్ కొమ్మనబోయిన, నాట్స్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ (మీడియా) మురళీ కృష్ణ మేడిచెర్ల, నాట్స్ నాయకులు నేషనల్ కోఆర్డినేటర్ (మార్కెటింగ్) కిరణ్ మందాడి, నార్త్ ఈస్ట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మెంట, న్యూ జెర్సీ చాప్టర్ కోఆర్డినేటర్ కుమార్ వెనిగళ్ల, కో- కోఆర్డినేటర్ ప్రసాద్ టేకి, న్యూ జెర్సీ చాప్టర్ అడ్వైజర్ వంశీ కృష్ణ వెనిగళ్ల, శ్రీకాంత్ పొనకాల, శంకర్ జెర్రిపోతుల, శ్రీదేవి పులిపాక, గాయత్రి చిట్లేటి, గీత, కృష్ణ నెక్కంటి, రాకేష్ వేలూరు,సూర్య గుత్తికొండ, సురేష్ బొల్లు, సురేష్ బొందుగుల, డిజె శేఖర్ తదితరులు ఈ పరేడ్‌లో పాల్గొన్నారు. నాట్స్ సభ్యులు, నాట్స్ కుటుంబ సభ్యుల చిన్నారులు ఈ పరేడ్‌లో చేసిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. తారిక, తన్వి లు చేసిన టాలీవుడ్ డాన్స్, సింధూర చేసిన క్లాసికల్ నృత్యం విశేషం గా ఆకర్షించాయి. రంగ మేడిశెట్టి చేసిన కృష్ణ వేషధారణ, భాగవత సందేశాలు కూడా అందరినీ బాగా ఆకట్టుకున్నాయి. భారత్ మాతా కీ జై! వందేమాతరం! జై హింద్ వంటి నినాదాలతో న్యూయార్క్ నగరం హోరెత్తింది. మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. చక్కటి సమన్వయంతో న్యూ జెర్సీ, ఫిలడెల్ఫియా చాప్టర్స్ నుంచి వచ్చిన నాట్స్ మిత్రులందరికీ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, అధ్యక్షుడు శ్రీహరి మందాడి అభినందనలు తెలియచేసారు.




డల్లాస్‌లో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సస్ ఆధ్వర్యంలో డల్లాస్ లో ఎన్నారైలు మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి భారత దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. మహాత్మా గాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్

మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సముపార్జనలో సర్వస్వం త్యాగం చేసి అసువులు బాసిన సమరయోధులను, మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ శుభాష్ చంద్రబోస్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి నాయకుల కృషిని ఎంత కొనియాడినా తక్కువేనని అన్నారు. డా. ప్రసాద్ తోటకూర భారత పతాక ఆవిష్కరణ చేసి, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెనాలి డబుల్ హార్స్ వారు ఇండియా నుంచి పంపిన అందరికీ ప్రీతి పాత్రమైన తెలుగింటి సున్నుండలు అందరి ముఖాలలో చిరునవ్వులు చిందించాయి. బోర్డ్ సభ్యులు రాజీవ్ కామత్, మహేందర్ రావు, రాజేంద్ర వంకావాల, తిరుమల్ రెడ్డి కుంభం, జస్టిన్ వర్గీస్, భారతి మిశ్రా, కళయ్ కృష్ణమూర్తి తదితర నాయకులు హాజరయ్యారు.























# ఘనంగా సింగపూర్ తెలుగు సమాజం (STS) గోల్డెన్ జూబ్లీ వేడుకలు

సింగపూర్ తెలుగు సమాజం (STS) 50 వసంతాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 31 ఆదివారం సింగపూర్ లోని మెరీనా సాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు సాగింది. ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా సాగింది. ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు , వేదిక వద్ద కూడా ఎంట్రీ పాస్ లు పొందే అవకాశం కల్పించారు. సింగపూర్ లో నివాసముంటున్న తెలుగు వారు కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలకు తరలివచ్చారు.





మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతంతో ప్రారంభమైన కార్యక్రమం గీతాలాపన , అన్నమయ్య కీర్తనలతో ఎంతో హాయిగా సాగింది. పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ అవధానం ఎంతో ఆసక్తి గా అలరించింది. పద్యాలు, చమక్కులు, పదాల కూర్పు , మధ్య మధ్య లో సమకాలిన విషయాల పై చర్చ ఎంతో ఉత్సాహం గా సాగింది. సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షులను వేదికపై ఆహ్వానించి సొసైటీ కి వారు చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు. వారి అమూల్యమైన సందేశాలను వినిపించారు. సింగపూర్ తెలుగు సమాజం 50 వసంతాలు గా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి భావి తరాలకు అందించడంలో ఎంతో కృషి చేస్తుంది.

తెలుగు పండుగలు దసరా, దీపావళీ, బతుకమ్మ, ఉగాది మొదలైన పండుగలను జరుపుకుంటూ ఐక్యతను చాటుకున్నారు అని మెచ్చుకున్నారు. తెలుగు వాళ్ళంతా కలిసి ఉండాలని ఆకాంక్షించారు. వేదికపై వారిని ఘనంగా సన్మానించారు.

గీతా భగత్ యాంకరింగ్ తో అలరించగా సింగర్ పార్థ సారథి సిరివెన్నెల సీతారామ శాస్త్రి ని స్మరిస్తూ పాడిన పాటలు అలరించాయి. సింగర్ ధనుంజయ్ పాడిన పాటలు ఉత్సాహాన్ని పెంచాయి, ప్రభా పాడిన పాటలు అలరించాయి.యువ సింగర్ హారిక నారాయన్ పాడిన పాటలకు యువత డాన్స్ చేశారు, పాటలో ఎనర్జీ చూపించారు.

యాంకర్ రవి ప్రోగ్రామ్స్ ను సమన్వయ పరుస్తూ ప్రేక్షకుల్లో ఉస్తాహాన్ని పెంచారు, లక్కీ దిప్పులను నిర్వహించి చిరు బహుమతులు అందించారు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసెంబ్లీ సమావేశాల కారణంగా రావడం లేదని తెలియజేస్తూ వీడియో సందేశాన్ని పంపించారు, ఉత్సవాలు












విజయవంతం కావాలని ఆకాంక్షించారు ముఖ్య అతిధులుగా విచ్చేసిన మాజీ మంత్రి మల్లా రెడ్డి ఆహుతులను మాటలతో ఉత్సాహాన్ని పెంచారు. పూలు అమ్మిన పాలు అమ్మిన కాలేజీ లు కట్టిన ఎంఎల్ఏ అయినా మినిస్టర్ అయినా అంటూ చెప్పిన డైలాగు తో సభలో అందరూ జతకలిసి హొరెత్తించారు. తెలుగు వారందరూ కలసి మెలిసి ఉండాలని సూచించారు. తెలుగు వారికి తెలుగు సమాజం చేస్తున్న సేవలను అభినందించారు. సన్ షైన్ హాస్పిటల్ ఏండి డా. గురవారెడ్డి తెలుగు భాష గొప్పతనాన్ని తెలుగు వారి ఔన్నత్యాయాన్ని తెలియజేస్తూ తెలుగు వారందరూ కలిసివుండాలని కోరారు.

జబర్దస్త్ షో నటులు వెంకీమంకీ , గడ్డం నవీన్, పంచ్ ప్రసాద్ కామెడీ షో అందరినీ ఆకట్టుకుంది. సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ ప్రత్యేక ఆకర్షణ. ముద్ద పప్పు అన్నం కాన్సెప్ట్ తో అందరినీ నవ్వులు పూయించింది.మాటలు, ఆటలు , డాన్స్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సన్నివేశాలతో ఫన్నీ డైలాగ్స్ తో సరదాలు పంచింది. యాష్ టీమ్ డాన్స్, ఇమిటేషన్ రాజు మిమిక్రీనీ ఎంజాయ్ చేశారు.తెలుగింటి భోజనాలతో రుచికరమైన డిన్నర్ అందించారు. మహిళల ఫ్యాషన్ షో అందరినీ ఆకట్టుకుంది.





సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ విజయవంతం అవడానికి కృషి చేసిన కమిటీ సభ్యులు జ్యోతీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పుల్లన్నగారి, నగేష్, అనిల్ పోలిశెట్టి, ప్రసాద్ , సుప్రియ, సమ్మయ్య, మల్లిక్, గోపి, యామిని బొమ్మా రెడ్డి ఇతర సభ్యులు, సహకరించిన పూర్వ అధ్యక్షులు, స్పాన్సర్స్ , వాలంటీర్స్ ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రెసిడెంట్ బొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## 'రైతు కోసం తానా' కూళ్ళ గ్రామంలో రైతులకు టార్పలిన్స్ మరియు పవర్ స్ప్రేయర్స్ పంపిణీ

తెలుగు ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించటానికి ముందుండే తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఇప్పుడు తానా అద్యక్షులు నరెన్ కొడాలి మరియు తానా కొశాధికారి రాజ కసుకుర్తి అద్వర్యంలో రైతుల కోసం చేపట్టిన 'రైతు కోసం తానా' పేరుతో టార్పలిన్స్ మరియు పవర్ స్ప్రేయర్స్ అందిస్తోంది. ఈ కార్యక్రమం పేరుతో కూళ్ళ గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ చిట్టూరి వెంకట సూర్యప్రకాశ్ రావు చౌదరి గారు తన 80వ జన్మదిన పురస్కరించుకుని గ్రామంలోని రైతులకు టార్పాలిన్స్ బహుకరించారు.

పంటలు తీసుకొచ్చే సమయంలో వచ్చే వానల వల్ల ఇబ్బందులు పడే రైతులకు ఈ టార్పాలిన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామస్తులు తెలియజేశారు. తానా చేసే ఇటువంటి సేవా కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు మరిన్ని ఇలాంటి ప్రయోజన కార్యక్రమాలు చేపట్టాలని ఇక్కడికి విచ్చేసిన వారు ఆకాంక్షించారు.








## న్యూజెర్సీలో తానా బ్యాక్ ప్యాక్ వితరణ - ఫ్రీహోల్డ్ బరో స్కూల్ లో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘము (తానా) న్యూజెర్సీ టీం అధ్వర్యంలో ఫ్రీహోల్డ్ బరో స్కూల్ లో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చెయటం జరిగింది. దాదాపు 200 మంది స్కూల్ విద్యార్థులకి స్థానిక స్కూల్ అధికారులు, పోలిస్ అధికారులు మరియు తానా ప్రథినిధుల చెతులమీదగా బాక్ ప్యాక్లు మరియు స్కూల్ సామాగ్రిని అందించారు.

అమెరికాలోని కమ్యూనిటీకి తమ వంతుగా సేవలందించాలన్న ఉద్దేశ్యంతో తానా అధ్యక్షులు నరేన్ కొడాలి మరియు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లావు నాయకత్వంలో తానా ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తాందని తానా ప్రథినిధుల తెలియచెసారు. తానా న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్ చంద్ నారెపలుపు మరియు స్కూల్ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచినందుకు తానా కోశాధికారి రాజా కసుకుర్తి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచెసారు.

ఈ కార్యక్రమంలో తానా కోశాధికారి రాజా కసుకుర్తి, తానా న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్ చంద్ నారెపలుపు, తానా యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకురి, తానా ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీనివాస్ ఒరుగంటి, సతీష్ మేకా మరియు తానా సేవకులు సుధీర్ రామపురం, ఉమా రవి, కిరణ్ భాసన, వెంకట్ పుసులూరి, రామక్రిష్ణ చెరుకురి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఫ్రీహెల్డ్ బరో స్కూల్ స్కూల్ నిర్వాహకులు, టీచర్లు మాట్లాడుతూ, తానా కమ్యూనిటీకి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా బ్యాక్ ప్యాక్ కింద తమ స్కూల్ను ఎంపిక చేసుకుని పిల్లలకు స్కూల్ బ్యాగ్లను పంపిణీ చేసినందుకు వారు స్థానిక తానా నాయకులకు ధన్యవాదాలు చెప్పారు. పిల్లల తల్లితండ్రులు కూడా తానాకు తమ అభినందనలు తెలియజేశారు.

## ఛార్లెట్ లో తానా 'బ్యాక్ ప్యాక్ ' కార్యక్రమం..పిల్లలకు స్కూల్ బ్యాగ్ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం ప్రతి ఏటా బ్యాక్ప్యాక్ పేరిట చిన్నారులకు స్కూల్ బ్యాగ్లను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. తమను ఆదరించిన అమెరికాలోని కమ్యూనిటీకి తమవంతుగా సేవలందించాలన్న ఉద్దేశ్యంతో తానా ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కూడా బ్యాక్ప్యాక్ కార్యక్రమాన్ని తానా నాయకులు చేపట్టారు. ఛార్లెట్లో ఆగస్టు 20వ తేదీన హార్నెట్ నెస్ట్ ఎలిమెంటరీ స్కూల్లోని పేద పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమం కింద దాదాపు 300కు పైగా బ్యాగ్ లను పిల్లలకు అందజేశారు. ఇందులో క్రేయాన్స్, ఎరేజర్స్, పెన్సిల్, షార్పనర్స్, పెన్నులు తదితర వస్తువులను కూడా కలిపి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛార్లెట్ లోని తానా నాయకులు పలువురు పాల్గొన్నారు. తానా అప్పలాచియాన్ ప్రాంతీయ ప్రతినిధి రవి వడ్లమూడి(నాని), తానా స్పెషల్ ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్ నాగమల్లేశ్వర పంచుమర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేని, తానా టీమ్ స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, తానా హెల్త్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ మాధురి ఏలూరి, తానా రైతుకోసం చైర్ రమణ అన్నే పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు, టీచర్లు మాట్లాడుతూ, తానా కమ్యూనిటీకి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా బ్యాక్ ప్యాక్ కింద తమ స్కూల్ ను ఎంపిక చేసుకుని పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను పంపిణీ చేసినందుకు వారు స్థానిక తానా నాయకులకు ధన్యవాదాలు చెప్పారు. పిల్లల తల్లితండ్రులు కూడా తానాకు తమ అభినందనలు తెలియజేశారు.





## హారిస్ బర్గ్ లో హైవే పరిశుభ్రతను దత్తత తీసుకున్న తానా మిడ్ అట్లాంటిక్ టీమ్

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (TANA) సేవ కార్యక్రమాలు చేయడం లో ముందు ఉంటుంది, సామాజిక బాధ్యతలో భాగంగా హారిస్ బర్గ్ లోని సిల్వర్ స్ప్రింగ్ టౌన్ షిప్ రహదారిని శుభ్రం చేసే కార్యక్రమాన్ని సెప్టెంబర్ 6వ తేదీన విజయవంతంగా నిర్వహించారు. తానా ప్రెసిడెంట్ నరేన్ కొడాలి నాయకత్వంలో , బోర్డ్ మెంబర్ రవి పొట్లూరి , తానా బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, తానా మిడ్ అట్లాంటిక్ రీజినల్ ప్రతినిధి ఫణి కాంతేటి మరియు కమ్యూనిటీ నాయకులు సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి, సతీష్ చుండ్రు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 100 కి పైగా విద్యార్థులు తానా వాలంటీర్స్ సామాజిక బాధ్యతలో భాగంగా కలిసి హైవే క్లీనింగ్ చేపట్టారు. తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ లో రాజు గుండాల, వెంకట్ ముప్ప, శ్రీను కోట, శ్రీనివాస్ అబ్బూరి, నవీన్ తోకల, వేణు మక్కిన, కిషోర్ కోన్క, రాకేష్ పైడి కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు అందరికీ రుచికరమైన బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేశారు. పాల్గొన్న విద్యార్థులకు వెంకట్ సింగు, ఫణి కాంతేటి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా తానా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తానా బోర్డ్ మెంబర్ రవి పొట్లూరి తో పాటు పలువురు అభినందించారు.

## రష్యాలోని ఎల్బ్రస్ శిఖరం పైన తానా విశ్వ గురుకులం పతాకం



రష్యాలోని ఎల్బ్రస్ శిఖరంపై తానా విశ్వ గురుకులం పతాకంను తానా బోర్డ్ డైరెక్టర్లు నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, జానీ నిమ్మలపూడి రష్యాలోని ఏడు శిఖరాల్లో అత్యంత ఎత్తైన పర్వతమైన ఎల్బ్రస్ శిఖరం (Mount Elbrus) పై ఎగురవేశారు. అమెరికాలో మొట్టమొదటిసారిగా వాల్మీకి రామాయణం తెలుగులో బోధించడానికి తానా సన్నాహాలను పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ పతాకాన్ని ఎగురవేసి తానా (TANA) చేస్తున్న కార్యక్రమాన్ని అందరి దృష్టికి తీసుకువచ్చారు. విశ్వ గురుకులంలో వాల్మీకి రామాయణం తరగతులు సెప్టెంబర్ నుంచి మొదలవు తున్నాయి. ధర్మం అంటే కర్తవ్యాలను నిబద్ధతతో, నైతికతతో నిర్వహించడం. ఈ ధర్మగుణాలను నేటి తరం వారికి అందించా లనే ఉద్దేశ్యంతో రామాయణం వంటి ఇతిహాసాల్లోని విలువలను పరిచయం చేసే కథా ప్రయాణం ఇది అని తానా నాయకులు తెలిపారు. 5–14 వయస్సుకల పిల్లలకు ఒక సెషన్, 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు మరో సెషన్ ఏర్పాటు చేశారు. అలాగే 18 సంవత్సరాల వయస్సుకలవారికి నేటి జీవనవిధానానికి రామాయణ పాఠాలను నేర్పనున్నారు. ఇలా మంచి విషయాలను బోధించే ఈ విశ్వగురుకులంలో చేరాల్సిందిగా తానా నాయకులు తెలుగుకమ్యూనిటికి విప్తి చేశారు. ఆసక్తి గలవారు ఇక్కడ https://events.tana.org/event/viswa-gurukulam-2025 నమోదు చేసుకోగలరు.



# హాంగ్ కాంగ్ లో గిడుగుకు ఘనంగా తెలుగు నివాళి

తెలుగు భాషా దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జరుపుకుంటారు. ఈ రోజును గిడుగు రామమూర్తి జయంతిగా జరుపుకుంటూ, తెలుగు భాష వికాసానికి ప్రధాన కారకుడైన గిడుగు రామమూర్తికి ఇది ఘన నివాళి. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

గిడుగు రామమూర్తి పంతులు గారి తెలుగు భాషపై చేసిన కృషిని గురించి కొన్ని ముఖ్యాంశాలు: వ్యావహారిక భాషా ఉద్యమం: గిడుగు రామమూర్తి పంతులు గారు తెలుగు భాషలో వ్యావహారిక భాషా ఉద్యమానికి పితామహులుగా పిలువబడతారు.

**ముఖ్య సిద్ధాంతాలు:**

"మాట్లాడే భాషే రాయాలి, రాసే భాషే మాట్లాడాలి", "భాష ప్రజల కోసం, ప్రజల భాషే అసలైన భాష", "గ్రాంథిక భాష కాకుండా వ్యావహారిక భాష విద్యాబోధనకు ఉపయోగపడుతుంది"

**భాషా సంస్కరణలు:**

పాఠశాలల్లో వ్యావహారిక భాష బోధనకు కృషి, తేలికైన తెలుగు భాషా ప్రయోగాన్ని ప్రోత్సహించడం, తెలుగు భాషలో ఉన్న క్లిష్టమైన పదజాలాన్ని సరళీకరించడం

**ఆయన రాసిన ముఖ్య పుస్తకాలు:**

"సమాజిక భాషా శాస్త్రము", "ఆంధ్ర భాషాభివృద్ధి", "వ్యావహారిక భాషా వాదము", "నూతన వ్యాకరణము"

**గిడుగు వారి ఆలోచనలు:**

భాష ప్రజల అవసరాలను బట్టి మారుతుంది, భాష సజీవమైనది, నిరంతరం పరిణామం చెందుతుంది, సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషే ఉత్తమమైన భాష, విద్యాబోధన సులభతరం కావాలంటే వ్యావహారిక భాష అవసరం

ఈనాటికీ గిడుగు వారి భాషా సిద్ధాంతాలు తెలుగు భాషా అభివృద్ధికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయి. ఆయన చూపిన బాట తెలుగు భాషా వికాసానికి ఎంతగానో తోడ్పడింది.

ది హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య గిడుగు రామమూర్తి పుట్టినరోజును తెలుగు సాంస్కృతిక ఉత్సవంగా జరుపుకుంది. గిడుగు సేవలను తెలుపుతూ, తెలుగు భాషను నేర్చుకోవడంలో ఉన్న ప్రాముఖ్యతను స్థాపక సభ్యురాలు జయ పీసపాటి వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు తెలుగు భాష, సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రదర్శిస్తు క్లాసికల్, సెమి క్లాసికల్, జానపద మరియు టాలివుడ్ పాటలు – నృత్యాలను ఘనంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కవితలు, కథా విన్యాసాలు కూడా నిర్వహించారు. పిల్లలకు చిత్రకళా పోటీలు కూడా నిర్వహించారు. వార్షికంగా, ది హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పిల్లలని – వారి అభిరుచుల్ని, కళలను ప్రోత్సహించడాన్ని సమర్థిస్తున్నామని, దాదాపు రెండు దశాబ్దాలుగా వారాంతంలో తెలుగు తరగతులు నిర్వహిస్తున్నామని, తమ సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించిన తమ కార్యవర్గ సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలుపుతు , పిల్లలని వారి తల్లిదండ్రిని అభినందిస్తూ భాష నేర్చుకోవడంలో ముందడుగు వేయడానికి ఉత్సాహం చూపిస్తున్నందుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# దక్షిణాఫ్రికాలో ఘనంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు

తెలుగు భాషకు విశిష్ట సేవలందించిన గిడుగు వెంకట రామమూర్తి జయంతిని సంధ్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని దక్షిణాఫ్రికాలోని జొహెన్స్‌బర్గ్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక డ్రీమ్ హిల్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో వేడుకలను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, తెలంగాణా అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా , దక్షిణాఫ్రికా తెలుగు సంఘం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆద్యంతం కోలాహలంగా సాగింది . పలు ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రవాస తెలుగు బాల,బాలికలు , మహిళలు పాడిన పాటలు, పద్యాలతో ఆహూతులను అలరించాయి.తెలుగు సాహిత్యం, తెలుగు వ్యాకరణం లోని పలు ప్రశ్నలతో సాగిన తెలుగు క్విజ్ కార్యక్రమం ఆకట్టుకుంది. పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని, తెలుగు సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇటీవల నిర్వహించిన పద్యాలు, ఉపన్యాసాల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు, నిర్వాహకులు బహుమతులు, ధ్రువపత్రాలు, పోటీల్లో ఆసక్తిగా పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.



# మెల్‌బోర్న్‌లో ఘనంగా అష్టావధాన కార్యక్రమం

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో అష్టావధాన కార్యక్రమంగా ఘనంగా జరిగింది. జనరంజని రేడియో సంస్థ, శ్రీవేదగాయత్రి పరిషత్, సంగీత భారతి న్యూజిలాండ్ తెలుగు సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా అవధాని, అవధానార్చనా భారతి, కవిరాజహంస, శారదామూర్తి శ్రీ తటవర్తి శ్రీకళ్యాణ చక్రవర్తి చేసిన అవధానం అందర్నీ ఆకట్టుకుంది. ఈ అవధాన కార్యక్రమానికి న్యూజిలాండ్ ప్రప్రథమ శతకకర్తగా రికార్డులు సాధించిన శ్రీమతి డా. తంగిరాల నాగలక్ష్మి సంచాలకురాలిగా నిర్వహించారు.సమస్య, దత్తపది, వర్ణన, నిషిద్ధాక్షరి, న్యస్తాక్షరి, ఆశువు, కృతిపద్యం, చిత్రానికి పద్యం, అప్రస్తుత ప్రసంగం అనే అంశాలతో ఉత్కంఠతో సాగిన ఈ అష్టావధానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ఉన్నత సాహిత్య ప్రమాణాలతో కొనసాగింది. తెలుగు భాషను, సాహిత్యాభిమానాన్ని పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని పలువురు ప్రేక్షకులు సూచించారు. ఈ అవధాన కార్యక్రమాన్ని వీక్షించిన పలువురు ప్రముఖులు, అవధాని, సంచాలకులు, నిర్వాహక సంస్థలను అభినందించారు. తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన ప్రోత్సాహాన్ని కల్పించారు. అప్రస్తుత ప్రసంగంలో పాల్గొన్న 11 ఏళ్ల చిరంజీవులు కృష్ణ సుహాస్ తటవర్తి ధ్రువ్ అకెళ్ళ అప్పటికప్పుడే అద్భుతమైన ప్రశ్నల వర్షం కురిపించడం అవధానాలలోనే ప్రత్యేకత సంతరించుకున్నది. కృతిపద్యం అనే అంశంలో చిన్నారులు గాయత్రి నందిరాజు, తన్వి వంగల సభాసదుల మనసులను చూరగొన్నారు. సాంకేతిక సహకారం శరణ్ తోట అందించారు.







# ప్రముఖ కథా రచయిత్రి రాధిక మంగిపూడికి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం

ప్రముఖ కథా రచయిత్రిగా, కవయిత్రిగా, వ్యాఖ్యాత్రిగా పేరుతెచ్చుకున్న "శ్రీ సాంస్కృతిక కళాసారథి – సింగపూర్" సంస్థ ప్రధాన కార్యనిర్వాహకవర్గ సభ్యురాలు రాధిక మంగిపూడి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారానికి ఎంపిక అయ్యారు. 2023 సంవత్సరానికిగాను వివిధ రంగాలలో ప్రసిద్ధిగాంచిన 48 మందిని ఎంపిక చేసినట్లుగా, వారిలో హాస్య రచనల విభాగంలో రాధిక ఎంపికయ్యారని తెలుగు విశ్వవిద్యాలయం వారు పత్రికా ప్రకటనలో తెలిపారు.రాధిక 2016లో సింగపూర్లో తన సాహితీ ప్రస్థానం ప్రారంభించి ఇప్పటివరకు 3 కథా సంపుటాలు, 2 కవితా సంపుటాలు, 2 పద్య శతకాలు, ఒక వ్యాస సంపుటి రచించారు. ఆగస్టు 16వ తేదీ అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో హ్యూస్టన్ మహానగరంలో జరిగిన "14వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు"కు ప్రధాన అతిథులలో ఒకరిగా రాధిక హాజరయ్యారు. "తొలిసారి అమెరికా పర్యటనతో పాటు అంతటి ప్రతిష్ఠాత్మక వేదికపై తాను ప్రసంగించడం, తన 8వ పుస్తకం "కథ కంచికి" అనే నూతన కథా సంపుటి సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ చేతులమీదుగా ఆవిష్కరించబడడం చాలా సంతోషంగా ఉందని, ఆ వెనువెంటనే తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారానికి ఎంపిక అవ్వడం ఇంకా ఆనందంగా ఉందని రాధిక తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారాల కమిటీ సభ్యులకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాధిక ఈ పురస్కారం అందుకోబోవడం పట్ల శ్రీ సాంస్కృతిక కళాసారథి సంస్థ అధ్యక్షులు రత్నకుమార్ మరియు ఇతర సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ రాధికను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు తెలుగు సంస్థల ప్రతినిధులు, డా. వంశీ రామరాజు వంటి భారత సాహితీ సాంస్కృతిక రంగ ప్రముఖులు, సాహిత్యకారులు, శ్రేయోభిలాషుల నుండి రాధికకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా 'వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' అధ్యక్షులు, అమెరికా హాస్యబ్రహ్మ వంగూరి చిట్టెన్ రాజు, తనకు 2011లో హాస్య రచన విభాగంలో వచ్చిన అదే కీర్తి పురస్కారం మళ్ళీ తమ సంస్థ అంతర్జాతీయ సమన్వయకర్త అయిన రాధిక అందుకోబోవడం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. త్వరలో హైదరాబాద్ లో పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య నిత్యానందరావు తెలియజేశారు.

# మిస్సోరిలో నాట్స్ ఉచిత వైద్య శిబిరం




భాషే రమ్యం సేవే గమ్యం అనే నినాదానికి తగ్గట్టుగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ ఎన్నో కార్యక్రమాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మిస్సోరీలో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేస్తోంది. మిస్సోరిలో మహాత్మాగాంధీ సెంటర్లో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అనేక మంది తెలుగువారికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. నాట్స్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు డా. సుధీర్ అట్లూరి, డా. బాపుజీ దార్సి రోగులకు పరీక్షలు చేసి ఉచిత వైద్య సేవలు అందించారు. నాట్స్ మిస్సోరి చాప్టర్ కోఆర్డినేటర్ సందీప్ కొల్లిపార, నాగ శ్రీనివాస్ సిస్లత్తో పాటు పలువురు వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. రోగులకు సహాయం చేయడం, వారి వివరాలు నమోదు చేయడం వైద్యులకు సహకరించడం వంటి పనులను స్వచ్ఛందంగా నిర్వర్తించి శభాష్ అనిపించుకున్నారు. నాట్స్ మిస్సోరి విభాగం ప్రతి నెల ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడాన్ని నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి నాట్స్ మిస్సోరి నాయకులను ప్రత్యేకంగా అభినందించారు.






# డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు అరుదైన గౌరవం

రాజ్యసభ మాజీ సభ్యులు, విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాల గ్రహీత, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు టెక్సాస్ రాష్ట్రంలో అరుదైన గౌరవం లభించింది. టెక్సస్ రాష్ట్ర ప్రభుత్వంతో సహా, ఫ్రిస్కో, గార్లండ్, లిటిల్ ఎల్మ్ నగరాల మేయర్ల నుండి పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అభినందన పూర్వక అధికారిక గుర్తింపు పత్రాలు పొందడం తెలుగువారందరికీ గర్వకారణమని పలువురు ప్రవాస భారతీయులు కొనియాడారు. గార్లాండ్ నగర మేయర్ డిలన్ హెడ్రిక్‌తో జరిగిన ప్రత్యేక సమావేశంలో డా. యార్లగడ్డకు అధికారిక గుర్తింపు పత్రాన్ని మేయర్ స్వయంగా అందచేసి అభినందించారు.సాహిత్య రంగంలోనే గాక, సాంస్కృతిక రాయబారిగా, రచయితగా, ఉత్తర, దక్షిణ ప్రాంతాల భారతదేశ వారధిగా తన రచనలతో సౌభ్రాతృత్వం, జాతీయ ఐక్యతను పెంపొందించినదుకుగాను టెక్సాస్ రాష్ట్ర ప్రభుత్వంతో సహా టెక్సాస్ రాష్ట్రంలోని లిటిల్ ఎల్మ్, గార్లాండ్, ఫ్రిస్కో నగరాలు ఆయన్ను అభినందిస్తూ లేఖలు విడుదల చేశాయి. మంగళవారం సాయంత్రం ఫ్రిస్కోలో స్థానిక తెలుగు వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వీటిని ఆయా నగరాల అధికార ప్రతినిధులు ఆచార్య యార్లగడ్డకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రవాసాంధ్రులు డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. టెక్సాస్ రాష్ట్ర గవర్నర్‌కు, ప్రభుత్వానికి, ప్రజలకు, ఆయా నగరాల మేయర్లకు, ప్రజలకు లక్ష్మీప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు

# ఫీనిక్స్‌లో ఘనంగా ఆటా డే వేడుకలు




అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) అనిర్వచనీయమైన వేడుక నిర్వహించింది. ఫీనిక్స్, అరిజోనాలోని మెసా కన్వెన్షన్ సెంటర్‌లో వైభవోపేతమైన కార్యక్రమం ఆటా డే (2025)ను చేపట్టి నాలుగువేల మందికి పైగా ఆహుతులను మధురానుభూతుల్లో నింపింది. ఆటా సంప్రదాయ కార్యక్రమం, ఏడుకొండలవాడైన శ్రీనివాసుడి కల్యాణంతో ఈ ఉత్సవాన్ని ప్రారంభించింది. అందరి శ్రేయస్సు కోరుతూ నిర్వహించిన ఈ కమ్మని వేడుకలో భాగస్వాములవడం తమకు దక్కిన మహాభాగ్యమని హాజరైన తెలుగువారందరూ మురిసిపోయారు. ఎంతో రుచికరమైన, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన లడ్డూ ప్రసాదాన్ని కన్నులకద్దుకుని స్వీకరించి భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. చాండ్లర్ (ఫీనిక్స్) మేయర్ కెవిన్ హార్ట్‌కీ ఈ వేడుకకు హాజరై తెలుగు కమ్యూనిటీ సేవలను ప్రశంసించారు. ఆటా నేషనల్ టీమ్ అధ్యక్షుడు జయంత్ చల్లా, ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్‌రెడ్డి, కార్యదర్శి సాయినాథ్ బోయపల్లి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నర్సిరెడ్డి గడ్డికోపుల, ట్రస్టీ వెన్నరెడ్డి హాజరై ఫీనిక్స్ టీమ్‌కు అభినందనలు తెలిపారు. ఆటా ప్రాంతీయ డైరెక్టర్ రఘునాథ్ గాడి, కోఆర్డినేటర్లు సునీల్ అన్నపురెడ్డి, శుభ గాయం, మదన బొల్లారెడ్డి, స్పోర్ట్స్ చైర్ శేషిరెడ్డి గాడి, మహిళా విభాగం బింద్యా, కో చైర్ దివ్య తలసిల, కల్చరల్ చైర్ కాంతిప్రియ, సహచరులు నివేదిత గాడి, ప్రధాన సభ్యులు పరితోష్ పోలి, శివ దేవగుడి, రవి గర్లపాటి, అరవింద్, ప్రణయ్, ప్రవీణ్, దీరజ్ పోలా, రుకుమైలా, మాలతి గర్లపాటి, విజయ్ కందుకూరి, సారితా బండారు, సుదర్శన్ ఈ ఈవెంట్‌ను గొప్పగా నిర్వహించడానికి విశేషంగా కృషి చేశారు. స్వామి వారి కల్యాణానంతరం బిజినెస్ ఫోరమ్ సమావేశం నిర్వహించారు. తమతమ వ్యాపారాల్లో తమదైన మార్క్ చూపిన వ్యాపారులు తమ అనుభవాలను, అనుసరించిన మార్గాలను ఔత్సాహిక వ్యాపారవేత్తలకు వివరించి ప్రోత్సహించారు. ఆటా నేషనల్ టీమ్ అధ్యక్షుడు జయంత్ చల్లా, మాధవీరెడ్డి, కిరణ్ వేదాంతం, బాల పట్టెం, మధు రాయపాటి ఈ ఫోరంలో తమ అమూల్య సందేశమిచ్చారు. మొత్తమ్మీద ఈ కార్యక్రమం నూతన వ్యాపారవేత్తలకు ఒక మార్గదర్శకంగా నిలిచిందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం కనువిందు చేసింది. రోజంతా జరిగిన కార్యక్రమాలతో మెసా కన్వెన్షన్ సెంటర్ కళకళలాడింది. ఫ్యాషన్ షో, పిల్లల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ ఒక గొప్ప మెమొరీగా నిలిచాయి. హాయిగొలిపే సాయంత్రం వేళ, గాయని సుమంగళి అండ్ రాగిన్ బ్యాండ్ లైవ్‌కాన్సర్ట్‌తో అందరినీ హుషారెత్తించారు. ఉర్రూతలూగించే పాటలతో ప్రతి ఒక్కరినీ కుర్చీలోంచి లేపి డ్యాన్స్ చేయించారు. ఆటా నేషనల్ టీమ్ అధ్యక్షుడు జయంత్ చల్లా గత కొన్నినెలలుగా అమెరికాలోని 25 నగరాల్లో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. రాబోయే 19వ ఆటా కన్వెన్షన్‌ను వచ్చే ఏడాది(2026) జూలై 31, ఆగస్టు1, 2 తేదీల్లో బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్‌రెడ్డి, అమెరికాలో, భారత్ లో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రస్తావించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ ఏడాది (2025) డిసెంబర్ 12 నుంచి 27 వరకు ఆటా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వివరించారు. డిసెంబర్ 27న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గ్రాండ్ ఫినాలే ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

# ఫీనిక్స్ క్వార్టర్స్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో..వినాయక చవితి వేడుకలు

కెంట్‌లోని డార్ట్‌ఫోర్డ్ నగరంలో ఫీనిక్స్ క్వార్టర్స్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 27 నుంచి ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులంతా కుటుంబ సమేతంగా విచ్చేసి, గణపతి ఆశీస్సులు పొందారు. భారతీయ, తెలుగు వంటకాలతో విందు, ప్రసాద ఏర్పాట్లు చేశారు. చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణేష్ లడ్డూ వేలం నిర్వహించగా రమణ%-%ప్రతిభ దంపతులు దానిని సొంతం చేసుకున్నారు. ఆగస్టు 31న గణపతిని ఊరేగించిన, నిమజ్జనం చేశారు. ఈ వేడుకలు 700 మంది హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు డార్ట్ ఫోర్డ్ ఫీనిక్స్ క్వార్టర్స్ కమ్యూనిటీ వాలంటీర్ కృష్ణ పవన్ చల్లా తెలిపారు.





# సింగపూర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

గణేష్ నవరాత్రి ఉత్సవాలను సింగపూర్‌లోని తెలంగాణ వాసులతో కలిసి కరీంనగర్ జిల్లాకు చెందిన భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆఖరు రోజున చిట్ల విక్రం ఉష ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం నిమజ్జన వేడుకలను ఘనంగా, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. వినాయకుడి ప్రతిమను భక్తిపూర్వకంగా నిమజ్జనానికి తీసకెళ్లారు. అనంరతం సముద్ర తీరం వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ వేడుకల్లో చిట్ల విక్రం, విజయ్, చిట్టపల్లి మహేష్, చల్ల కృష్ణ, ఐటీ విజయ్, మహేష్, స్వామి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




## తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా ఆధ్వర్యంలో.. ఘనంగా తెలుగు బడి ప్రారంభోత్సవం

తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (టీఎస్ఎన్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు బడి 2025-26 విద్యాసంవత్సర ప్రారంభోత్సవ సభ విశేష విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమానికి 150 మందికి పైగా హాజరై, తెలుగు భాషపై తమకున్న అభిమానం, మమకారాన్ని చాటుకున్నారు. గత విద్యాసంవత్సరానికి లభించిన విశేష ఆదరణ ఆధారంగా నిర్వాహకులు ఈ సంవత్సరం 30 మంది పిల్లల చేరిక ఉంటుందని భావించినప్పటికీ, 60 మందికి పైగా పిల్లలు చేరడం నెబ్రాస్కా రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు ప్రముఖులు తమ అనుభవాలు, స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందించారు. డాక్టర్ ఫణి తేజ్ అడిదమ్ యు ఎన్ ఓ ప్రొఫెసర్, మాజీ హిందూ దేవాలయ చైర్మన్ తెలుగు భాష, సంస్కారం, సాంప్రదాయం, భవిష్యత్ జ్ఞానం అని ఒక గొలుసు లాగా అనుసంధానమై ఉంటాయని వివరించారు. డాక్టర్ చంద్రకాంత్ ఆరే బహుభాషలు నేర్చుకోవడం వల్ల మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు బడి ఉపాధ్యాయులు వేణు, దివ్యముఖ, పవిత్ర, స్వప్నా, వీణా మాధురి, సుధీర్ లంక అధికారికంగా పరిచయం చేశారు. అనంతరం తల్లిదండ్రులు, పిల్లలకు తమను తాము పరిచయం చేసుకున్నారు. అలాగే, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, పిల్లలతో ప్రశ్నోత్తర సెషన్ నిర్వహించగా, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా తానా పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆమోదం పొందిన పాఠ్య ప్రణాళిక అందుబాటులో ఉండటం వారికి విశేషంగా ఆనందాన్ని ఇచ్చింది. సభ విజయవంతం కావడానికి సహకరించిన కార్యవర్గం, అతిథులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా ఆర్జే ఝాన్సీ సమన్వయం, ఆకర్షణీయమైన నిర్వాహణతో కార్యక్రమానికి విశేష అందాన్ని చేర్చారు. కొల్లి ప్రసాద్, కార్యవర్గం తరపున తానా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజా కసుకర్తి, భాను మగులూరి, తానా అధ్యక్షులు నరేన్ కొడాలికి నెబ్రాస్కా తెలుగు బడి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రారంభం నుంచి ముగింపు వరకు అహర్నిశలూ శ్రమించి విజయవంతం చేయడంలో భాగస్వామ్యం చేసిన తాతారావు, సాంబా, రమేష్, అనిల్, వేణు మురకొండ, వీరు ముప్పారాజు, పవన్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి కృషిని రాజా కోమటిరెడ్డి సభలో ప్రత్యేకంగా ప్రశంసించారు.






## హ్యూస్టన్ లో దిగ్విజయంగా 14వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు

అమెరికాలో ఆగస్ట్ 16-17, 2025 తేదీలలో హ్యూస్టన్ మహానగరంలో "14వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు" తెలుగు భాషా, సాహిత్యాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ అత్యంత వైభవంగా జరిగింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి సంయుక్త నిర్వహణలో రెండు రోజుల పాటు జరిగిన ఈ సాహితీ సదస్సులో భారత దేశం నుంచి 15 మంది ప్రముఖ సాహితీవేత్తలు, అమెరికాలో పలు నగరాల నుండి 75 మందికి పైగా విచ్చేసి, 28 విభిన్న వేదికలలో పాల్గొని సుమారు 250 మంది ఆహూతుల సమక్షంలో తెలుగు భాషా, సాహిత్య సౌరభాలని పంచుకున్నారు. హ్యూస్టన్ లో తెలుగు బడి, మన బడి బాలబాలికలకి తెలుగు నేర్పుతున్న ఉపాధ్యాయులకి గురువందన సత్కారాలతో మొదలయిన ఈ జాతీయ స్థాయి సాహిత్య సదస్సుని "పద్మభూషణ్" ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ లాంఛనప్రాయంగా ప్రారంభించగా భారతదేశం నుంచి తొలిసారి అమెరికా విచ్చేసిన ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ "సినిమా సాహిత్యం, తెలుగు భాష" అనే అంశం మీద సాధికారంగా చేసిన ప్రధానోపన్యాసంతో అందరి ఆకట్టుకున్నారు. కాలిఫోర్నియాలోని ఆర్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పురోభివృద్ధికి వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా తరపున వంగూరి చిట్టెన్ రాజు, గిరిజ దంపతులు లక్ష డాలర్ల భూరి విరాళం చెక్కును సభాముఖంగా ఆ విశ్వవిద్యాలయం డైరెక్టర్ రాజు చమర్తి గారికి అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు భాషా, సాహిత్యాలకి ఎవరో, ఏదో చెయ్యాలి అనే కంటే ఉన్న వ్యవస్థలని పటిష్టం చెయ్యాలి అని వంగూరి చిట్టెన్ రాజు పిలుపునివ్వగా, దానికి ఆచార్య యార్లగడ్డ, రాజు చమర్తి సముచితంగా స్పందించారు. శాయి రాచకొండ, రాధిక మంగిపూడి, బుర్రా సాయి మాధవ్ పాల్గొన్న ఈ ప్రత్యేక వేదిక సదస్సు విశిష్ట ప్రాధాన్యతని సంతరించుకుంది. ఈ సదస్సులో మొత్తం 17 నూతన తెలుగు గ్రంథాలు ఆవిష్కరింపబడగా అందులో 5 వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ప్రచురణలు కావడం విశేషం. పాణిని జన్నాభట్ల నిర్వహణలో జరిగిన 'అమెరికా కథ' చర్చా వేదిక, విన్నకోట రవిశంకర్ నిర్వహణలో జరిగిన కవితా చర్చా వేదిక, బుర్ర సాయి మాధవ్ తో శాయి రాచకొండ నిర్వహించిన ముఖాముఖి, ఉరిమిండి నరసింహారెడ్డి, శారదా కాశీవజఝల నిర్వహించిన సాహిత్య ప్రహేళికల కార్యక్రమాలు, కథా రచన పోటీ మొదలైన ఆసక్తికరమైన అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. డాలస్ నివాసి, తానా సాహిత్య వేదిక అధ్యక్షులు, అమెరికాలో ప్రముఖ సాహితీవేత్త అయిన డా. తోటకూర ప్రసాద్ గారికి వంగూరి ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారం అందించి సత్కరించింది. రెండు రోజులపాటు 50కి పైగా వక్తలు పాల్గొన్న వివిధ ప్రసంగ వేదికలలో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, బుర్రా సాయి మాధవ్, ఈమని శివనాగిరెడ్డి, జీ. వల్లీశ్వర్, రాధిక మంగిపూడి, కోసూరి ఉమాభారతి, హరి మద్దూరి, శారద ఆకునూరి, జ్యోతి వలబోజు, ఇర్షాద్ జేమ్స్, దయాకర్ మాడా, సత్యం మందపాటి, మద్దుకూరి విజయ చంద్రహాస్, కె గీత, అఫ్సర్, కల్పనా రెంటాల, వ్యాసకృష్ణ, జెపి శర్మ, కొండపల్లి నిహారిణి, విజయ సారథి జీడిగుంట, అత్తలూరి విజయలక్ష్మి, కేతవరపు రాజ్యశ్రీ తదితరులు ప్రసంగించగా, అమెరికా దయాస్పోరా కథ షష్టిపూర్తి ప్రత్యేక వేదికలో ఆచార్య కాత్యాయనీ విద్మహే, సి నారాయణస్వామి, భాస్కర్ పులికల్ ప్రసంగించారు. సదస్సు నిర్వహణకి ఆర్థిక సహాయం అందజేసిన వదాన్యులకు ప్రధాన నిర్వాహకులు వంగూరి చిట్టెన్ రాజు, శ్రీకాంత్ రెడ్డి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సదస్సు నిర్వాహకవర్గ సభ్యులుగా శాయి రాచకొండ, దీప్తి పెండ్యాల, శ్రీనివాస్ పెండ్యాల, ఇంద్రాణి పాలపర్తి, కోటి శాస్త్రి, పంకజ్, రామ్ చెరువు, పుల్లారెడ్డి, కావ్య రెడ్డి, ఇందిర చెరువు, శాంత సుసర్ల, ఉమా దేశభొట్ల, వాణి దూడల తదితరులు వ్యవహరించారు. రెండు రోజుల కార్యక్రమం యూట్యూబ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయబడింది.

# ఘనంగా సైమా 2025 అవార్డు వేడుకలు

దుబాయ్ లో సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్(సైమా)2025 వేడుక ఘనంగా జరిగింది. దక్షణాదిలో ఈ అవార్డులకు ఎంతో ప్రతిష్టాత్మక గుర్తింపు ఉంది. ప్రతీ ఏటా సౌత్ సినీ ఇండస్ట్రీకి చెందిన సినిమాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులను టాలెంట్ ను గుర్తింపు వారిని అవార్డులతో సైమా సత్కరిస్తూ ఉంటుంది. ప్రతీ ఏడాదిలానే ఈ ఏడాది కూడా సైమా అవార్డుల కార్యక్రమం జరుగుతుండగా మొదటి రోజు కన్నడ, తెలుగు సినిమాలతో ఆడియన్స్ ను ఆకట్టుకున్న నటీనటులు, సాంకేతిక నిపుణులు అవార్డులు అందుకున్నారు. 2024లో సెన్సార్ అయిన సినిమాలకు సంబంధించి కల్కి2898ఏడీ, పుష్ప2 సినిమాలకు ఎక్కువ అవార్డులు వరించాయి. సైమా అవార్డుల 13వ ఎడిషన్ లో తెలుగులో ఎక్కువగా పుష్ప2 నాలుగు అవార్డులు గెలుచుకోగా కల్కి సినిమాకు కూడా ఎక్కువ అవార్డులే దక్కాయి.

పుష్ప2 సినిమాకు అవార్డుల పంట

ఉత్తమ నటుడిగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అవార్డు దక్కించుకోగా, ఉత్తమ నటిగా రష్మిక మందన్నా, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవీ శ్రీ ప్రసాద్ అవార్డులు దక్కించుకోవడంతో పుష్ప2కు ఈ ఏడాది సైమాలో మొత్తం నాలుగు అవార్డులు దక్కినట్లైంది.

బెస్ట్ ఫిల్మ్ గా కల్కి

ఉత్తమ చిత్రంగా అవార్డు దక్కించుకున్న కల్కి, ఉత్తమ సహాయ నటుడు కేటగిరీలో అమితాబ్ బచ్చన్ కు మరో అవార్డు దక్కింది. ఉత్తమ సహాయనటిగా అన్నా బెన్, ఉత్తమ విలన్ గా కమల్ హాసన్ కు అవార్డులు వరించాయి.

'అమరన్' సినిమా 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025' (సైమా 2025)లో పురస్కారాల పంట పండించింది. కోలీవుడ్ ఉత్తమ చిత్రంగా నిలిచిన ఈ సినిమాతో ఉత్తమ నటుడిగా శివ కార్తికేయన్, ఉత్తమ నటిగా సాయి పల్లవి, ఉత్తమ దర్శకుడిగా రాజ్‌కుమార్ పెరియసామి, ఉత్తమ సంగీత దర్శకుడిగా జీవీ ప్రకాశ్ కుమార్ పురస్కారాలు దక్కించుకున్నారు. దుబాయ్‌లో శనివారం అట్టహాసంగా జరిగిన ఈ సైమా వేడుకలో తమిళ, మలయాళ సినిమాలకు అవార్డులు ప్రదానం చేశారు. తమిళ చిత్రాలకు సంబంధించిన క్రిటిక్స్ విభాగంలో 'సత్యం సుందరం' సినిమాకి గానూ కార్తి ఉత్తమ నటుడిగా పురస్కారం గెలుచుకున్నారు. చిత్ర పరిశ్రమకు సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్నందుకు శివ కుమార్‌ను, 25ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకున్నందుకు త్రిషను ప్రత్యేక అవార్డులతో సత్కరించారు. ఇక ఈ 13వ సైమా వేడుకల్లో మలయాళ చిత్రసీమ నుంచి 'ఆడు జీవితం' చిత్రానికి గానూ ఉత్తమ నటుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్, ఉత్తమ దర్శకుడిగా బ్లెస్సీ పురస్కారాలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమల్‌హాసన్, ఖుష్బూ, శ్రుతిహాసన్, మీనా, సుహాసిని తదితరులు సందడి చేశారు.

**సైమా2025 విజేతలు వీరే..**

ఉత్తమ చిత్రం: కల్కి2898ఏడీ
ఉత్తమ డైరెక్టర్: సుకుమార్ (పుష్ప2)
ఉత్తమ డైరెక్టర్(క్రిటిక్స్): ప్రశాంత్ వర్మ (హను మాన్)
ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప2)
ఉత్తమ నటి: రష్మిక మందన్నా (పుష్ప2)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్): తేజా సజ్జ (హను మాన్)
ఉత్తమ నటి(క్రిటిక్స్): మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ సహాయనటుడు: అమితాబ్ బచ్చన్ (కల్కి)








ఉత్తమ సహాయనటి: అన్నా బెన్ (కల్కి)
ఉత్తమ నూతన నటి: భాగ్యశ్రీ బోర్సే (మిస్టర్ బచ్చన్)
ఉత్తమ సంగీత దర్శకుడు: దేవీ శ్రీ ప్రసాద్ (పుష్ప2)
ఉత్తమ గేయ రచయిత: రామజోగయ్య శాస్త్రి (దేవర- చుట్టమల్లే)
ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్: శిల్పా రావ్ (దేవర- చుట్టమల్లే)
ఉత్తమ గాయకుడు: శంకర్ బాబు కందుకూరి (పుష్ప2- పీలింగ్స్)
ఉత్తమ విలన్: కమల్ హాసన్ (కల్కి)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: రత్నవేలు (దేవర)
ఉత్తమ హాస్యనటుడు: సత్య (మత్తు వదలరా2)
ఉత్తమ నూతన నిర్మాత: నిహారిక కొణిదెల (కమిటీ కుర్రోళ్లు)
ఉత్తమ నూతన నటుడు: సందీప్ సరోజ్ (కమిటీ కుర్రోళ్లు)
ఉత్తమ నూతన దర్శకుడు: నందకిషోర్ ఇమాని (35 చిన్న కథ కాదు)
ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా: అశ్వినీదత్









## 'ఓజీ' పాటల హిట్

పవన్‌కల్యాణ్ నటిస్తున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఈ నెల 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. సోషల్‌మీడియాలో అది వైరల్‌గా మారింది. దాంతో ఈ సినిమాపై మరింతగా అంచనాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో చిత్ర ట్రైలర్ ఎప్పుడొస్తుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో పవన్‌కల్యాణ్ ఓజస్ గంభీర అనే పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించబోతున్నారు. ట్కస్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని, పవన్‌కల్యాణ్ అభిమానులకు ఓ పండగలా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్‌రాజ్, శ్రియారెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, నిర్మాతలు: డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి, దర్శకత్వం: సుజీత్.

పవన్ కల్యాణ్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే పవన్ కల్యాణ్ పుట్టినరోజున కారుపై ఓజీ కూర్చున్న ఓ కొత్త లుక్ రిలీజ్ చేశారు. దీంతో పాటు గ్లింప్స్ రిలీజ్ చేసిన మేకర్స్ తాజాగా మరో అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ నుంచి ఓమి అనే సాంగ్‌ను విడుదల చేశారు. ఈ సాంగ్‌లో ఓజీ విలన్ ఇమ్రాన్ హష్మీ కనిపించారు.

ఈ పాటకు అద్వితీయ లిరిక్స్ అందించగా.. శ్రుతి రంజని, ప్రణతి, శ్రుతిక, అద్వితీయ ఆలపించారు. కాగా.. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి కీ రోల్ ప్లే చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా 25న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమాకు ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు.

## మహేష్, రాజమౌళి చిత్రంపై పెరిగిపోతున్న అంచనాలు

మహేశ్‌బాబు హీరోగా రూపొందుతోన్న తాజా చిత్రం 'ఎస్ఎస్ఎమ్‌బీ 29' (వర్కింగ్ టైటిల్). రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ ప్రియాంకా చోప్రా హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలు చేస్తున్నారు. కేఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. జక్కన్న పలు షెడ్యూల్స్ ను కంప్లీట్ చేశారు. ఇప్పుడు కెన్యాలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. అయితే ఆఫ్రికన్ అడవుల సాహస యాత్ర బ్యాక్ డ్రాప్ తో మూవీ రూపొందుతున్నట్లు ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తుండగా.. జక్కన్న మాత్రం తన కెరీర్ లో నెవ్వర్ బిఫోర్ అనేలా ఉంటున్నారు. ఇప్పటివరకు కూడా ఎలాంటి అధికారిక ప్రకటన ఇవ్వలేదు. షూటింగ్ కు సంబంధించి ఎలాంటి లీక్స్ రాకుండా హై సెక్యూరిటీ మధ్య నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మహేష్, జక్కన్న మూవీకి సంబంధించి సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. అవి క్షణాల్లో వైరల్ గా మారుతున్నాయి. ఇప్పుడు సినిమాలో రాముడిగా మహేష్ కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. నిజానికి గత ఏడాది ఈ రూమర్ వినిపించగా.. ఇప్పుడు మళ్లీ స్ప్రెడ్ అవుతోంది.


ముఖ్యంగా ఇటీవల మహేష్ ప్రీ లుక్ ను రాజమౌళి రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అందులో రుద్రాక్ష, త్రిశూలం, ఢమరుకం, నంది చిహ్నాలు ఉన్న లాకెట్.. సూపర్ స్టార్ మెడలో ఉంది. దీంతో సినిమాలో డివోషనల్ ఎలిమెంట్స్ ఉంటాయని అంతా ఫిక్స్ అయ్యారు. ఇప్పుడు రాముడిగా మహేష్ కనిపించనున్నారని చెబుతున్నారు. ఇంకొందరు.. ఏఐ ద్వారా రాముడిగా మహేష్ లుక్ ను కూడా రూపొందించి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దీంతో అవి నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే నిజంగా మహేష్ రాముడిగా కనిపిస్తే.. ఆ రోల్ లో నటించిన హీరోల జాబితాలో ఆయన చేరుతారు. ఇప్పటికే ఎన్టీఆర్, బాలకృష్ణ, ప్రభాస్ తదితరులు రాముడి పాత్ర పోషించారు. ఇప్పుడు నిజంగా.. మహేష్ ను రాముడిగా రాజమౌళి చూపిస్తే ఫ్యాన్స్ కు మంచి ట్రీటే. మరి ఇందులో నిజమెంతో ఉందో వారికే తెలియాలి. ఆ నెలలో మహేష్ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేస్తామని ఇప్పటికే రాజమౌళి అనౌన్స్ చేశారు. కాబట్టి అప్పుడు మహేష్ రోల్ పై క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

జక్కన్న నెక్స్ట్ టార్గెట్ హాలీవుడ్. అక్కడ కూడా తెలుగు సినిమా జెండా పాతేయడమే ఎజెండాగా ముందుకు కదులుతున్నారు. ఎస్ ఎస్ ఎంబీ 29 ప్లానింగ్ ఆ విధంగానే కనిపిస్తుంది. ఏకంగా 120 దేశాల్లోనే మహేష్ సినిమా రిలీజ్ అవుతుందంటే అందరిలోనూ ఆసక్తి నెలకొంటోంది.



## నరేష్ కామెడీ సినిమా ఆల్కహాల్

అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఆల్కహాల్. ఈ సినిమాకు మెహర్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్లపై నాగవంశీ, త్రివిక్రమ్ భార్య సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. మందు తాగాని వ్యక్తితో బలవంతంగా మందు తాగిపిస్తే.. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. కామెడియన్ సత్యతో పాటు రుహాని శర్మ, నిహారిక ఎన్ఎమ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీజర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీజర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా




పలికించగల నటుడిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల కానుంది.


# WHY GACHIBOWLI?

ASBL LOFT

LUXURY 3BHKS
AT ₹1.84 Cr


Property Rates in Financial District, Gachibowli have increased by **54% in the last 5 years.**




Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

Gachibowli property rates show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


WHAT MAKES ASBL LOFT
'BEST-IN-THE-SEGMENT'
ASBL
LOFT
Massive
55,000 sq. ft.
with World-Class Amenities
HIGHEST in the segment
CEILING HEIGHT
BIGGEST in the segment
LIVING ROOM
ROOM-SIZED
balcony
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761